# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# ఎలీషా, అద్భుతములను జరిగించిన దేవుని సేవకుడు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Lazarus; Alastair Paterson

ద  త్తత చేస  ుకు న్న  వారు: Ruth Klassen

అనువాద  ము చేసినవారు: Paul Prabhakar P.

స  మర్పించు వారు: Bible for Children

www.M1914.org

BFC
PO Box 3
Winnipeg, MB R3C 2G1
Canada

©2021 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



పొలమును దున్నుటకు చాలినన్ని ఎద్దులు లేవు, ఒక ఎద్దు అవసరమైయున్నది, కాని యౌవనుడైన ఎలీషా అనే రైతును ఇవేమి ఆపలేకపోయాయి. ఎద్దు స్థానమును తాను తీసుకొని దున్నడం ప్రారంభించాడు. అతడు ఖచ్చితముగా బలవంతుడై, తెలివైన, కష్టపడి పనిచేసేవాడై యుండాలి.



ఎలీషా పొలమును దున్నుచుండగా దేవుని ప్రవక్తయైన ఏలీయా అక్కడికి వచ్చి ఎలీషాను పిలిచాడు. ఎలీషా తన పొలమును వదలి ఏలీయాను వెంబడించాడు. ఒక దినమున దేవుడు ఏలీయాను సుడిగాలిలో ఆకాశమునకు కొనిపోయాడు. ఇప్పుడు ఎలీషా ఇశ్రాయేలీయులకు ప్రవక్త అయ్యాడు.



ఏలీయా తననుండి వెళ్లిపోయినందుకు ఎలీషా
విచారించినను అతడు ఏలీయాకున్నటువంటి
శక్తిని యిమ్మని దేవుని ప్రార్థించాడు. ఎలీషా
ఏలీయాయొక్క దుప్పటిని పట్టుకొని ఏలీయా
చేసినట్టుగానే నదినీటిమీద కొట్టగానే
ఆ నదియొక్క నీళ్లు

రెండుగా చీలిపోయాయి.
ఇప్పుడు దేవుడు తనతో
ఉన్నాడని ఎలీషా
గ్రహించాడు.



ఎలీషా బేతేలు పట్టణమునకు ఎక్కిపోవుచుండగా కొంతమంది పోకిరీలు "బోడివాడా, ఎక్కిపో" అని ఎగతాళి చేశారు. దేవుని సేవకుడైన ఎలీషాను వారు లెక్కచేయలేదు. అప్పుడొక భయంకరమైన సంఘటన జరిగింది. రెండు ఆడు ఎలుగు బంట్లు అడవిలోనుండి వచ్చి వారిలో నలభై రెండు మందిని చీల్చివేశాయి.

ఒక దినమున ఎలీషా అప్పుచెల్లించలేని స్థితిలోఉన్న ఒక విధవరాలిని కలిసాడు ఆమె అప్పును తీర్చలేకపోగా అప్పుయిచ్చినవాడు అమె యిద్దరి కుమారులను బానిసలుగా పట్టుకొనుటకు వచ్చాడు. ఎలీషా ఆ విధవరాలితో- నీవు వెళ్లి నీ పొరుగువారందరి దగ్గర వట్టి పాత్రలను ఎరవు తెచ్చుకో అని చెప్పాడు. దేవుడు ఆ విధవరాలికోసం ఒక అద్భుతమైన కార్యాన్ని జరిగించబోతున్నాడు.



ఆ విధవరాలి దగ్గర కేవలం ఒక చిన్న నూనె కుండ మాత్రమే ఉంది. కాని ఆ చిన్న నూనెకుండతో ఆమె అన్ని పాత్రలలో కొంచెము నూనెపోసి నింపింది. ఒకవేళ ఆమె దగ్గర పెద్దతొట్టెలు ఉండిఉంటే దేవుడు వాటినికూడ నూనెతో నింపిఉండేవాడు. ఆ నూనెను అమ్మి ఆ విధవరాలు తన కుమారులిద్దరిని విడిపించుకొంది.



ఎలీషా తమ పట్టణమునకు
వచ్చినప్పుడెల్ల తమతో
ఉండుటకు ఒక జంట ఒక
చిన్న గదిని ఎలీషా కొరకు
కట్టించారు. ఆ గదిలో
అతనికొరకు
మంచము, బల్ల,
పీట, దీపస్తంబమును
ఉంచారు. ఈ గదిలో
ఎలీషా మాత్రమే
బసచేసేవాడు.



ఈ జంట తనయెడల చూపించిన దయకు వారికేదైనా చేయాలని ఎలీషా అనుకొన్నాడు. వారికి పిల్లలు లేరని తెలుసుకొని ఎలీషా ఆమెకు ఆమె నమ్మలేని ఒక విషయాన్ని చెప్పాడు. "మరుసటి సంవత్సరము ఈ సమయానికి నీ కౌగిటిలో ఒక బాబు ఉంటాడు" అని చెప్పాడు. ఎలీషా చెప్పినట్లుగానే మరుసటి సంవత్సరము ఆమెకు ఒక కుమారుడు జన్మించాడు.



కొన్ని సంవత్సరములైన తరువాత ఆ బాలుడు తన తండ్రితో కలిసి పొలమునకు వెళ్లాడు, తనకు తీవ్రమైన తలనొప్పి రావడం చేత ఆబాలుడు ఏడ్చాడు. వారు అతనిని అతని తల్లివద్దకు తెచ్చినప్పుడు మధ్యాహ్నము వరకు తన బిడ్డను ఆమె తన ఒడిలో ఉంచుకొంది. ఆతరువాత ఆబిడ్డ చనిపోయాడు. అప్పుడు ఆమె తన బిడ్డను ఎలీషా గదిలో మంచముమీద పెట్టింది. ఆమెకు ఎవరు సహాయము చేయబోతున్నారని నీవనుకుంటున్నావు?



ఎలీషా అని అనుకొంటున్నావా? అవును. ఆమె గాడిదకు గంత కట్టి ఎలీషావద్దకు త్వరగా పోయింది. ఎలీషా ఆమె యింటికి వచ్చి బాలుని గురించి ప్రార్ధించగా దేవుడు ఆ బాలునికి మరల ప్రాణమును దయచేశాడు. "ఇదిగో నీకుమారుని ఎత్తుకో" అని ఆమె బిడ్డను ఆమె చేతులలో పెట్టాడు. ఆమె ఎంత సంతోషించి ఉంటుంది!





సిరియా దేశములో నయమాను
అను ఒక సైన్యాధిపతి నివసించాడు.
అతడు ధైర్యవంతుడైన
పరాక్రమశాలి అయినప్పటికి
అతనికి కుష్ఠరోగము ఉన్నది.

నయమాను భార్యదగ్గర సేవచేయుటకు
ఒక అమ్మాయి ఉంది. ఆమె ఇశ్రాయేలు
దేశమునుండి చెరగొని తేబడినది.
ఆ అమ్మాయి నయమానుతో-
"ఇశ్రాయేలులో ఉన్న ప్రవక్త దగ్గర
మీరుండాలని నేనెంతో
కోరుచున్నాను; అతడు
మీకు కలిగిన కుష్ఠరోగమును
నయము చేస్తాడని" చెప్పింది.



అప్పుడు నయమాను బంగారమును,
వెండిని, ప్రశస్తమైన వస్త్రములను తీసికొని
ప్రవక్తయొద్దకు బయలుదేరాడు.





ఎలీషా సేవకుడు బయటకు వచ్చి నయమానుతో- "నీవు యొర్దానునదికి పోయి ఏడుసార్లు స్నానము చేయుము, అప్పుడు నీవు శుద్ధుడవగుదువని" చెప్పాడు. అందుకు నయమాను రౌద్రము తెచ్చుకొని సిరియ దేశములోని నదులలో స్నానముచేసి బాగుపడలేనా అనుకొని తిరిగివెళ్లాడు.



అప్పుడు నయమాను
సేవకులలో ఒకడు
బ్రతిమాలినప్పుడు అతడు
ఒప్పుకొని యొర్దానునదిలో
ఏడుసార్లు మునిగి
బాగుపడ్డాడు. అతనిని
కుష్ఠరోగము విడిచినది.
అప్పుడు నయమాను
తనను స్వస్థపరచిన నిజ
దేవుని ఆరాధించాడు.



ఎలీషా మరణించిన తరువాత
కూడ దేవుడు ఎలీషాను
వాడుకొన్నాడు. ఎలీషా
పాతిపెట్టబడిన సమాధిలో
ఒకని శవమును పాతిపెట్టారు.
చనిపోయిన మనిషి
దేహమునకు ఎలీషా
ఎముకలు తగలగానే ఆ
చనిపోయిన మనుష్యుడు
సజీవుడయ్యాడు. తన
సేవకుడైన ఎలీషా ద్వారా
దేవుడు తన గొప్ప శక్తిని
చూపించాడు.

ఎలీషా, అద్భుతములను జరిగించిన దేవుని సేవకుడు

ఈ కథను మనము బైబిలులో

2 రాజులు 2-13 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.